**Singers:** P Suseela **Music Director:** K.V Mahadevan

---

ముత్యమంతా పసుపు ముఖమెంతో ఛాయ ముత్తైదు కుంకుమ బతుకంత ఛాయ ||2||

ముద్దు మురిపాలలొలొకు ముంగిళ్ళలోన మూడు పువ్వులు ఆరు కాయల్లు కాయ || ముత్యమంతా ||

ఆరనైదోతనము ఏ చోటనుండు అరుగులలికేవారి అరచేతనుండు ||2||

తీరైన సంపద ఎవరింటనుండు ||2||

దిన దినము ముగ్గున్న లోగిళ్ళనుండు || ముత్యమంతా ||

కోటలో తులిసెమ్మ కొలువున్న తీరు కోరికొలిచేవారి కొంగుబంగారు ||2||

గోవుమాలక్ష్మికి కోటి దండాలు ||2||

కోరినంతపాడి నిండు కడవళ్ళు ఆ.. || ముత్యమంతా ||

మగడు మెచ్చినచాన కాపురంలోన మొగలిపూల గాలి ముత్యాల వాన ||2||

ఇంటి ఇల్లాలికి ఎంత సౌభాగ్యం ||2||

ఇంటిల్లిపాదికి అంత వైభోగం || ముత్యమంతా ||

ముద్దు మురిపాలలొలొకు ముంగిళ్ళలోన మూడు పువ్వులు ఆరు కాయల్లు కాయ || ముత్యమంతా ||

www.telugulyrics.org